జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com



* పాతపట్నం రాజకీయాల్లో పెరుగుతున్న పొలిటికల్ హీట్ * నియోజకవర్గంలో క్యాడర్ పెంచుకుంటున్న జనసేన * 2029 ఎన్నికల రేసులో మేము ఉన్నామని సంకేతాలిస్తున్న కమలం పార్టీ * మూడేళ్ల ముందే 'సీటు మాదంటే మాది' అంటున్న కూటమి నాయకులు * వైసీపీ ఓటు బ్యాంకు సేఫ్ * స్థానిక ఎన్నికల తర్వాత ఎవరి గూటికి వారు వెళ్ళే అవకాశం





# జనసేన జోరు..
# టీడీపీ బేజారు..!

**కొత్తూరు, ఏప్రిల్ 17 (వార్త):** ఉత్తరాంధ్ర రాజకీయాల్లో కీలకమైన పాతపట్నం నియోజకవర్గంలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అధికార తెలుగుదేశం పార్టీలో అంతర్గత అసమ్మతి సెగలు కనిపిస్తుండగా, మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలు నియోజకవర్గంలో తమ పట్టు పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇంకో పక్క నియోజకవర్గంలో వైసీపీ వారి యొక్క ఓటు బ్యాంకు మాత్రం పదిలంగా ఉంది అనడంలో ఎటువంటి అనుమానం లేదు.ఈ పరిణామాలు రానున్న రోజుల్లో నియోజకవర్గ రాజకీయ చిత్రపటాన్ని మార్చేలా కనిపిస్తున్నాయి.

## టీడీపీలో ముదురుతున్న అసమ్మతి...

ప్రస్తుతం అధికార టీడీపీలో పాత, కొత్త నాయకుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా గత ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరిన నాయకుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. అలాగే ఆ మధ్య కాలంలో పార్టీ మారిన నాయకులకు పార్టీలో తమకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని, కనీసం గౌరవం కూడా లభించడం లేదని సదరు నాయకులు అంతర్గత సంభాషణల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "అవసరానికి వాడుకొని, ఇప్పుడు పక్కన పెట్టారు" అనే భావన వారిలో బలంగా నాటుకుపోయింది. కొందరు నాయకులైతే పార్టీ మారి తప్పు చేశామని పశ్చాత్తాపం చెందుతున్నట్లు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.అందుకేనేమో ఇంకో పార్టీ వీడి వచ్చిన నాయకులు ఎక్కడ కూడా కనిపించడంలేదు..

## జోరు పెంచుతున్న జనసేన, బీజేపీ...

కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో జనసేన, బీజేపీలు తమ ఉనికిని చాటుకునేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. ఇటీవల కాలంలో స్థానిక ఎమ్మెల్యే సొంత మండలం పాతపట్నంలోని పలువురు కీలక నాయకులు జనసేన తీర్థం పుచ్చుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అలాగే జనసేన పార్టీ నాయకులతో కొందరు టీడీపీ నాయకులకు టచ్ లో ఉన్నారని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వారికి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం బయటకు రావడం జరిగింది. ఇది టీడీపీకి కొంత ఆందోళన కలిగించే విషయమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో నాయకులు ఎవరికి వారుగా తమ మండలాలలో వర్గాలను కాపాడుకునే పనిలో పడ్డారు. ముఖ్యంగా వలస వచ్చిన నాయకులు ఇప్పుడు సైలెంట్ అయిపోవడం లేదా తమ పాత గూటికి వెళ్లే ఆలోచనలో ఉండటంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది.

## 2029 లక్ష్యంగా ప్రచారం...

వచ్చే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పాతపట్నం స్థానం తమదంటే తమదే అని కూటమిలోని మూడు పార్టీల నాయకులు ఇప్పటి నుంచే ప్రచారం మొదలుపెట్టారు. ప్రస్తుత టీడీపీ సిట్టింగ్ స్థానాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేస్తోంది. అయితే స్థానిక ఎమ్మెల్యే మామిడి దురుసుతనం, నాయకులపై, కార్యకర్తలపై బహిరంగంగా వారి మీద నోరు పారేసుకోవడం, సొంత గూటిలోనే వర్గాలు పెరగడం, టీడీపీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కలమట వెంకటరమణతో సన్నిహిత లోపం, మీడియా మిత్రులతో దురుసుగా వుండటం, ప్రత్యర్థులు పలు అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రజలలోకి తీసుకువెళ్తుండటంతో స్థానిక ఎమ్మెల్యే గ్రాఫ్ చాలా వరకు తగ్గిందనే చెప్పొచ్చు. ఇదే అదునుతో మరోపక్క జనసేన, బీజేపీ నాయకులు నియోజకవర్గంలో పెరిగిన తమ బలాన్ని చూపిస్తూ, ఈసారి తమకే అవకాశం అంటూ నియోజకవర్గంలో ప్రచార హోరుని చేసుకుంటున్నారు. చివరిగా పాతపట్నం నియోజకవర్గంలోని రాజకీయ విమర్శకుల అంచనా ప్రకారం.. ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న అసమ్మతి, మారుతున్న సమీకరణాల దృష్ట్యా వచ్చే ఎన్నికల్లో పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మారడం ఖాయంగా కనిపిస్తోందని. మరి అధిష్టానం ఈ అసమ్మతిని ఎలా చల్లారుస్తుందో, కూటమిలోని మిత్రపక్షాలను ఎలా సమన్వయ పరుస్తుందో వేచి చూడాలి.



# సిక్కోల్‌లో.. ఆపరేషన్ వెరిఫికేషన్

* క్షేత్రస్థాయిలో కలెక్టర్.. రైతు వాకిట కూర్చుని రికార్డుల తనిఖీ
* భూ రికార్డుల నమోదుపై ఆరా
* ఒక్క తప్పు దొర్లినా ఉపేక్షించేది లేదు
* కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**ఎల్ఎన్‌పేట, ఏప్రిల్ 17 (వార్త):** రైతులకు అక్షర దోషం లేని పట్టాదారు పాసు పుస్తకాలను అందించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో 'ఆపరేషన్ వెరిఫికేషన్' కార్యక్రమానికి చేపట్టారు. శుక్రవారం ఎల్.ఎన్.పేట మండలం సిద్ధాంతం గ్రామంలో పర్యటించిన ఆయన, రికార్డుల సవరణ ప్రక్రియను క్షుణ్ణంగా రైతులు, అధికారుల సమక్షంలోనే పరిశీలించారు. గ్రామంలోని మొత్తం 405 ఖాతాల స్థితిగతులపై కలెక్టర్ ఆరా తీశారు. మార్చి నెలలో జరిగిన వెరిఫికేషన్ డేటాను గత రెండు రోజుల తాజా సర్వేతో పోల్చి విశ్లేషించారు. గతంలో 359 ఖాతాల్లో డేటా తప్పుగా ఉన్నట్లు గుర్తించగా, వాటిని ప్రస్తుతం పూర్తిగా సరిచేశామని సిబ్బంది వివరించారు. మొత్తం ఖాతాల్లో 271 ఖాతాలు ముద్రణకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. సంక్లిష్టంగా ఉన్న మరో 26 ఖాతాలను ఆర్డీవో స్థాయి వెరిఫికేషన్ కోసం పంపినట్లు సిబ్బంది పేర్కొన్నారు. చనిపోయిన వారి పేరిట ఉన్న రికార్డులను కూడా సరి చేసినట్లు చెప్పగా, మిగిలిన ఖాతాల్లో ఫోన్ నంబర్లు, చిన్న చిన్న అక్షర దోషాలను గుర్తించి, వెంటనే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## రైతులతో ముఖాముఖి.. ఫిర్యాదుల పరిష్కారం..



సిద్ధాంతం గ్రామంలో రైతుల ఖాతాలను రాండమ్‌గా తనిఖీ చేసి, సిబ్బంది మీ ఇంటికి వచ్చారా? వివరాలు సరిచూశారా?.. అంటూ కలెక్టర్ నేరుగా గ్రామస్తులను ప్రశ్నించారు. దీనిపై గ్రామస్తులు స్పందిస్తూ వీఆర్వో, సర్వేయర్లు తమ సమస్యలను పరిష్కరించారని సానుకూలంగా సమాధానమిచ్చారు. గ్రామంలోని రైతు బాలిహరి ఖాతాను పరిశీలించి అందులో వివరాలను స్వయంగా చదివి వినిపించారు. రైతు తన వివరాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సిద్ధాంతం గ్రామంలోని '22-ఏ'లో ఉన్న గ్రామకంఠం సమస్యను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, ప్రస్తుత సర్వే ద్వారా గ్రామకంఠాన్ని 22-ఏ నుంచి తొలగించినట్లు స్పష్టం చేస్తూ రైతులకు తీపి కబురు అందించారు.

## 15 కిలోమీటర్ల దూరంలోని.. రైతు ఇంటికి..

సిద్ధాంతం గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో, అదే గ్రామంలో భూమి ఉన్న సరుబుజ్జిలి మండలం పర్వతాల పేటకు చెందిన రైతు అరసవిల్లి సోమేశ్వరరావు ఖాతా వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కేవలం ఫోన్ కాల్‌తో సరిపెట్టకుండా, అక్కడి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పర్వతాల పేటకు కలెక్టర్ స్వయంగా చేరుకున్నారు. సోమేశ్వరరావు ఇంటి వద్ద కూర్చుని, ఆయన వివరాలన్నీ చదివి వినిపించారు. ఖాతాలో ఉన్న ప్రతి అక్షరాన్ని సరిపోల్చుకుని రైతు సంతృప్తి వ్యక్తం చేసే వరకు అక్కడే ఉండి సమాచారం రాబట్టారు. ఈ పర్యటనలో ఎస్‌డీసీ ఎస్వీ లక్ష్మణమూర్తి, స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, రీ సర్వే సిబ్బంది, రెవెన్యూ, గ్రామ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# సరిహద్దులో.. ఎక్సైజ్ దాడులు

**సోంపేట ఏప్రిల్ 17 (వార్త):** ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భారీగా దాడులు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు కుమార్ మురళీధర్ సోంపేట ఎస్సై జివి రమణ, ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ సీఐ మధు కుమార్ నేతృత్వంలో ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన సోంపేట, కంచిలి మండలాలకు అనుకొని ఉన్న గంగాపూర్, రామచంద్రపూర్ గ్రామాల్లో ఒడిస్సా ఎక్సైజ్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సుమారు 5000 లీటర్ల పులియపెట్టిన బెల్లం వూటలను, 200 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు.



# మహిళా శక్తి అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం



**పలాస, ఏప్రిల్ 17(వార్త):** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక బిల్లు వస్తుంటే కుల మతాలకతీతంగా మహిళలందరూ పండగ చేసుకుంటున్న తరుణమిదని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి, ఆయన సైకో బ్యాచ్ చేస్తున్న విమర్శలు చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో అర్థం కావట్లేదని విమర్శించారు. ఇప్పటి వరకు వీరిని విలన్లు అనుకున్నాం. కానీ వీరు ఉత్త "జోకర్లు" అని కూడా ఈ మధ్య కాలంలో నిరూపించుకుంటున్నారని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి విడుదల రజిని.. తెలుగుదేశం వస్తే అకృత్యాలు జరుగుతున్నాయని, పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. ఆమె ఒక్కసారి గూగుల్ ఓపెన్ చేసి ఎన్‌సీఆర్‌బీ 2023 నివేదిక చూడాలని ఆమె సూచించారు. ఇప్పటికైనా వైసీపీ నాయ కులు మంచిగా మాట్లాడాలని హితవు పలికారు.

## బాధితునికి ఆసుపత్రిలో పరామర్శ



**కంచిలి, ఏప్రిల్ 17(వార్త):** పోలేరు గ్రామానికి చెందిన మొగిలి పురి శ్రీను రెండు రోజుల క్రితం హరిపురం సమీపంలో రోడ్డు ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయమైంది. దీంతో విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను శుక్రవారం కంచిలి ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా కల్పించారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు పోటీలు



**కవిటి, ఏప్రిల్ 17 (వార్త):** సోంపేట అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆర్.బెలగాంలో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు శుక్రవారం పోటీలు నిర్వహించారు. సేఫ్ స్కూల్ అనే కాన్సెప్ట్ పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు అగ్నిమాపక అధికారి ఎస్. సూర్యరావు తెలిపారు. అనంతరం విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జాగ్రత్త చర్యలు గూర్చి సూర్యారావు పలు సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాల విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సమయస్ఫూర్తితో ప్రమాదాలను ఎదుర్కోవాలని కోరారు. అలాగే గ్యాస్ లీకేజీ వంటి సమస్యలు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ ఆచారి, అగ్నిమాపక సిబ్బంది రామభద్రరావు, విజయ్‌కుమార్, నరేష్, రమణ, బాబురావు, ఈశ్వరరావు మహందాత సూర్యనారాయణ మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## అప్రమత్తంతోనే అగ్ని ప్రమాదాల నివారణ



**పలాస, ఏప్రిల్ 17 (వార్త):** అగ్ని ప్రమాదాలను అప్రమతంతోనే నివారించవచ్చని శ్రీ సత్య సాయి విద్య విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశం అన్నారు. జాతీయ అగ్నిమాపక సంరక్షణ వారోత్సవాలు ఏపిలో 17వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జరుగుతున్న క్రమములో శుక్రవారం రామకృష్ణాపురంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పలాస ఫైర్ ఆఫీసర్ బి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది నిర్వహించినారు. ఈ మాక్ డ్రిల్ కారక్రమములో ప్రధానంగా గ్యాస్ వాడకములో పొంచివున్న అగ్ని ప్రమాదాలు ఏ రకంగా నివారించాలో, ప్రమాదవశాత్తు భవనంలో అగ్ని ప్రమాదము జరిగితే సురక్షితంగా ఎలా బయటకు రావాలో, పై అంతస్తు నుండి ఏ విధంగా దిగాలో, ఫైర్ ఇంజన్ వచ్చేలోపు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనేక విషయాలు కళ్ళకి కట్టినట్లు చూపించి విద్యార్థిని విద్యార్థులలో మంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ సేఫ్టీ అనే అంశముపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు మాట్లాడుతూ అగ్నిప్రమాదం చాలా భయంకరమైనదని, దానిని ఏవిధంగా నివారించాలో, చిన్ననాటి నుండీ ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా కనీస అవగాహన కలిగివుండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరి, వైస్ ప్రిన్సిపాల్ మురళి, ఉపాధ్యాయులు అనుదీప్, చంద్రశేఖర్, సూర్యతేజ, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారీ శక్తిపై అవగాహన




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 (వార్త):** రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నారి శక్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మహిళలు తమకు అందివచ్చిన అవకాశాలు ను వినియోగించుకుని జీవితంలో ముందుకు సాగాలని , ప్రశాంత జీవనం లో ఒత్తిడీ నీ జయించాలని, ఒక లక్ష్యం దిశగా ప్రణాళిక లు రూపొందించాలని విద్యార్థినులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సీతమ్మ, భగవతి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణకు ఘన నివాళులు




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 (వార్త):** శాంతినికేతన్ హై స్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి స్కూల్ చైర్మన్ డి. కృష్ణ మూర్తి రెడ్డి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె. సి.పూరి ఉపాధ్యాయులు సురేఖ, శంకర్, శాంతి,రాజలక్ష్మి, యశోద, జయలక్ష్మి, ప్రమీల, స్నేహ, సరోజినీ పార్వతి, ప్రియదర్శిని ఇంటరక్ట్ క్లబ్ సెక్రటరీ డి. హర్షవర్ధన్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ స్వాతి పాల్గొన్నారు.

## ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 (వార్త):** పురుషోత్తపురం పుష్పగిరి షిర్డీ సాయి బాబా ఆలయంలో 26 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు, అభిషేకాలు హారతులు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరు వీధి వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాలం అశోక్ పూజల్లో పాల్గొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# బురద నీరే గతి!



-పది రోజులుగా మొరాయిస్తున్న మోటారు

-గిరిజన తండాల్లో తాగునీటికి కట..కట

(పలాస)

పలాస మండలం లొత్తూరు పంచాయతీలోని గిరిజన తండాల్లో గొంతెడు తోంది. ఒక వైపు మండుతున్న ఎండలు.. మరో వైపు చుక్క నీటి కోసం వారు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. దీంతో అక్కడి గిరిజనుల జీవితం రోజురోజుకు భారంగా మారుతోంది.

తాసురుడా, సెంధి వీధి, జెన్నాసాయి తండాల్లో చిన్నారులు చేతుల్లో బింది లతో... పెద్దలతో కలిసి కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ నీటి కోసం తిరుగుతున్న దుర్భర పరిస్థితి నెలకొంది. జెన్నాసాయి తండాలో ఉద్దానం ప్రాజెక్టు మోటారు పది రోజులుగా పాడైపోయినా.. మరమ్మతులు చేయకపోవడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ప్రజలు బురద కలిసిన బావి నీటినే తాగాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ నీటితోనే తాగుడుకి, వంటకి, రోజు వారీ అవసరాలకి ఆధారపడుతున్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నా... మరో మార్గం లేక నిరాశలో జీవనం కొనసాగిస్తున్నారు.

ఇక రహదారులు కూడా దారుణంగా ఉండడంతో అనారోగ్యం వచ్చినా ఆసుపత్రికి చేరుకోవడం కష్టంగా మారిందని గిరి పుత్రులు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌కు కాల్ చేయాలన్నా... సెల్ సిగ్నల్ లేక ప్రాణాలు పణంగా పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.సెధి వీధి, తాసురుడా, జెన్నాసాయి, డెర్లి, పెదపలియా తండాల గిరిజ నులు మాట్లాడుతూ "మాకు పెద్దగా ఏమీ వద్దు... కనీసం తాగునీరు, రోడ్డు, ఫోన్ సిగ్నల్ ఇవ్వండి" అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ తండాల వేదన ఎప్పుడు తీరుతుందో.. అధికారులు ఎప్పుడు స్పందిస్తారో చూడాలి మరి.





## ఫోటోగ్రాఫర్లు అంకితభావంతో పనిచేయాలి



**పలాస, ఏప్రిల్ 17 (వార్త):** యూనియన్ నిర్వహించే ధరలకే కట్టుబడి ఉండాలి సృష్టి ఐక్యత ఫోటో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు తెప్పల చిట్టి స్పష్టం చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చిన్నబాడంలో శుక్రవారం నియోజకవర్గస్థాయి ఫోటోగ్రాఫర్ల సమావేశం నిర్వహించారు. మారుతున్న ఆధునికత, ఫోటోగ్రాఫర్ ఉనికి కోల్పోతున్న నేపథ్యంలో, సృష్టి ఐక్యత ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు, సర్వ సభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో, పలువురు ఫోటోగ్రాఫర్స్ తమ అభిప్రాయాన్ని, యూనియన్ నాయకులు దృష్టికి తీసుకువెళ్లారు. యూనియన్ కార్యవర్గం, స్పందిస్తూ, ఈ ఏడాది మ్యారేజ్ సీజన్లో, రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో, యూనియన్ సభ్యులంతా ఐక్యంగా, తమ వృత్తి, కొంత రేట్లును నిర్ణయించారు. కొన్ని నియమ నిబంధనలో కొత్తగా సవరించుకోవడం జరిగింది. యూనియన్ లో సభ్యులకి ఎటువంటి సమస్యనైనా వెంటనే పరిష్కరించి, సభ్యునికి యూనియన్ అండగా ఉంటుందని, ప్రతినెల సర్వసత్ర సమావేశానికి ప్రతి ఒక్క సభ్యుడు హాజరుకావాలని లేనియెడల, యూనియన్ తీసుకునే చర్యలకు ఆయన బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక సభ్యునికి ఐడి కార్డు తప్పనిసరిగా అవసరమని, ఐడి కార్డ్ లేనిచో యూనియన్ నిర్ణయించిన ధరలకు వాళ్లకు ప్రింటింగ్, మిక్సింగ్ గాని వర్తించదని చెప్పారు. ఐడి కార్డ్ లేనిచో ప్రింటింగ్ వర్క్స్ చేయరని నిర్ణయించారు. ఈ నెలలో సభ్యత్వం, ఐడీ కార్డు లేనిచో ఈవెంట్స్ ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని వారిని, యూనియన్ సభ్యులు అడ్డుకోవడం జరుగుతుందని, కరిజ్మా ఆల్బమ్ విషయంలో ఒక్క సీట్ 600 పైన బుక్ చేయాలని, వన్ అవర్ వీడియో కి 10000 టూ అవర్ వీడియో కి 18000 బుక్ చేయాలని, పోస్ట్ వెడ్డింగ్ ప్రీ వెడ్డింగ్ వేర్వేరు ధరల్లో కస్టమర్ దగ్గర తీసుకోవాలని సూచించారు. యూనియన్ సభ్యులంతా ఐక్యంగా ఈ నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు తెప్పల చిట్టిబాబు, కోశాధికారి లోకేష్, గౌరవ అధ్యక్షులు సంపత్ రావు జయరాం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు, లోకేష్, వంక రాజేశ్, రైన్ బో సుందర్, నవ్య జానకీరావు, ఎస్ ఎల్ జి ఫలాక్స్, ఆనంద్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం సామాజిక ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 (వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ ,శాసనసభ్యులు బెందాలం అశోక్ అన్నారు. హాస్పిటల్ సందర్శించి గత దశాబ్ద కాలం నుండి కళగా ఉన్న డ్రైనేజ్ వ్యవస్థ తో ఉన్న సమస్య ఆసుపత్రిని పట్టి పీడిస్తుంది వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. నూతనంగా ప్రారంభోత్సవం చేయడానికి ప్రభుత్వ ఆసుపత్రి కి విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే టిఫా స్కానింగ్ ప్రారంభించారు. అగ్నిప్రమాదం వల్ల సంభవించేటప్పుడు వాటికి తీసుకోవాల్సిన చర్యలు వాటికి సంబంధించినటువంటి ఎక్విప్మెంట్స్ వాటర్ స్టోరేజ్ కేంద్రాన్ని మొదలగు కార్యక్రమాలన్నీ ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు.ఒక ఆదర్శ ఆసుపత్రి గా తీర్చి దిద్ది హాస్పిటల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ప్రారంభించిన ఇచ్ఛాపురం శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ కి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ దేవేందర్ రెడ్డి మిగతా వైద్య బృందం హాస్పిటల్ సిబ్బంది కాంటాక్ట్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అలాగే ఎప్పటినుంచో ఆస్పత్రిలో ఉన్న పాత అయినటువంటి ఎక్విప్మెంట్స్ తొలగించి కొత్త వాటిని మరల పునరుద్ధరించడానికి వాటికి కృషి చేయగలరని హాస్పిటల్ సిబ్బంది సూపరిండెంట్ కోరారు.

## చిన్నారులను జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి



**నరసన్నపేట, ఏప్రిల్ 17 (వార్త):** చిన్నారులను జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శోభారాణి సూచించారు. శుక్రవారం నరసన్నపేట ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పోలాకి, నరసన్నపేట మండలాల అంగన్వాడీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లులతో కలిసి సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. చిన్నారులకు ఎటువంటి పరిస్థితుల్లోనూ జంక్ ఫుడ్ ఇవ్వవద్దని స్పష్టం చేశారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తల్లుల్లో అవగాహన పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి



**నరసన్నపేట, ఏప్రిల్ 17 (వార్త):** వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్వైజర్ గణపతిరావు సూచించారు. శుక్రవారం నరసన్నపేట మండలం ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ వేతనదారులకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తప్పనిసరిగా తగినంత నీరు తాగడంతో పాటు వీలైనంత వరకు మజ్జిగ తీసుకోవాలని సూచించారు. ఎండలో ఎక్కువసేపు ఉండకుండా, సాధ్యమైనంత వరకు నీడలో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు.

## జలుమూరులో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్



**జలుమూరు, ఏప్రిల్ 17(వార్త):** ప్రభుత్వ పాఠశాలల పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఎంఈఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. శుక్రవారం జలుమూరు మండలం సంతబయలు పాఠశాలతో పాటు పలు పాఠశాలలో జరుగుతున్న ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల చేరికలను పెంపొందించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే కాకుండా, వాటి బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు సమగ్రంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మలక్ష్మీపురం సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం

**- సమయానికి రావడం లేదని గ్రామస్థుల ఆవేదన**




**సారవకోట, ఏప్రిల్ 17 (వార్త):** ధర్మలక్ష్మీపురం గ్రామ సచివాలయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరుకాకుండా ఆలస్యంగా రావడం, తమకు అనుకూలమైన సమయాల్లో కార్యాలయాన్ని తెరవడం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యమవుతున్నాయని, బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శిస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకుని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలను సమయానికి అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వేట నిషేధంతో బోట్ల నిలిపివేత

### - భృతి కోసం మత్స్యకారుల ఎదురుచూపులు

**పోలాకి, ఏప్రిల్ 17 (వార్త):** రాజారాంపురం, రాజపురం, గుప్పెడుపేట, కొవిరిపేట తదితర మత్స్యకార గ్రామాలలో మత్స్యకారులు తమ బోట్లను శుక్రవారం సముద్ర తీర ప్రాంతంలో నిలిపివేశారు. ఇటీవల ప్రభుత్వం సముద్రంలో చేపల వేటపై నిషేధం విధించడంతో వేటను పూర్తిగా నిలిపివేశారు. ప్రతి సంవత్సరం చేపల సంరక్షణ కోసం విధించే ఈ వేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో జీవనోపాధి కోసం ప్రభుత్వం అందించే భృతిపై ఆశలు పెట్టుకున్నారు. తమకు అందాల్సిన భృతి ఎప్పుడు అందుతుందోనని మత్స్యకారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకుంటుందనే నమ్మకంతో ఉన్నామని వారు తెలిపారు.



# రూ.5 కోట్లతో ఇచ్ఛాపురం మార్కెట్ అభివృద్ధి

### -సుడా ఆధ్వర్యంలో నిర్మాణం
### -వ్యాపారుల నుంచి 50 శాతం నిర్మాణ వసూలుకు నిర్ణయం
### నేడు మున్సిపాల్టీలో అవగాహన సదస్సు



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 (వార్త):** ఐదు దశాబ్దాల డైలీ మార్కెట్ అభివృద్ధి కల నెరవేరబోతోంది. నాటి పంచాయతీ కాలం నుంచి నేటి మున్సిపాలిటీ వరకు అభివృద్ధికి నోచుకోక అటు వ్యాపారస్తులకు ఇటు ప్రజలకు ఈ మార్కెట్ ఇబ్బందులకు గురి చేస్తోంది. ఎట్టకేలకు శ్రీకాకుళం అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ (సుడా)ఆధ్వర్యంలో నిర్మాణ పనులు జరిపేందుకు రంగం సిద్ధం చేశారు. ఇందుకు గాను రూ.5 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. జి ప్లస్ 1 తరహాలో నిర్మాణం జరుగుతుంది. దిగువ పార్కింగ్ గ్రౌండ్ ఫ్లోర్ ఆపై మరో అదనపు నిర్మాణం చేపట్టనున్నారు. అయితే నిర్మాణ వ్యయంలో 50 శాతం (రూ.2.50 కోట్లు) ప్రస్తుతం ఉన్న వ్యాపారస్తులు భరించాలి.ఇందుకు గాను విధి విధానాలు రూపొందించారు. దీనిపై వ్యాపారస్తులకు మున్సిపల్ కౌన్సిల్ హాల్ ఆవరణలో శనివారం అవగాహన సమావేశం ఏర్పాటు చేసి విశదీకరించనున్నారు. వ్యాపారులు సమ్మతి తెలియజేసి అంగీకారాన్ని తెలిపితే నిర్మాణ పనులు మొదలు పెడతారు. ఒక్కో షాపు దారునికి గరిష్టంగా 5 లక్షల రూపాయలు నాన్ రిఫండ్ నిధులు సేకరించి ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న వారికి నామ మాత్రపు అద్దె తో షాప్ లు లాటరీ పద్ధతిలో కేటాయించే అవకాశం ఉంది. అయితే అధిక భాగం బినామీలే ఉన్నారు. ప్రస్తుతం షాప్ అనుభవిస్తున్న వ్యాపారులు కు కేటాయిస్తే వ్యాపారస్తులు ముందుకు వస్తారు. ఎక్కువ శాతం కూరగాయలు, చేపలు ఇతర ఆహార పదార్థాలు అమ్మేవారు పేద వారే అధికంగా ఉన్నారు. ఏ రోజు భత్యం ఆరోజు తో పనిచేసే చిరు వ్యాపారులకు ఇది భారం గా మారుతోంది. మార్కెట్ నిర్మాణానికి నిర్దిష్ట టైమ్ బాండ్ పెట్టి నిర్ణీత కాలం లో పూర్తి చేయాలని కోరుతున్నారు. తీరా షాప్ లు పడగొట్టి రోడ్డు మీద పడేసాక అర్థాంతరంగా పనులు ఆపేస్తే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అంతవరకు తమకు ఒకే చోట వ్యాపారం చేసుకొనేందుకు తాత్కాలిక షెడ్ లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మరోవైపు ఇలాగే గత 20 ఏళ్ళుగా మోడల్ మార్కెట్ పేరుతో పాలకులు ఊరిస్తూ ఆ తర్వాత బుట్ట దాఖలు చేస్తున్నారని అంటున్నారు. కోవిడ్ టైం లో మార్కెట్ చెల్లా చెదురు కాగా ఇప్పుడు ఉన్న కొద్ది మందికి నిలువ నీడ కరువైంది. మరో వైపు ఇటీవలే మార్కెట్ ఆశీళ్ళ వేలం పాట 48 లక్షల కు చేరుకుందని దాని పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.నిత్యం పశువులు కోతులు ఆక్రమణ దారులతో ఇబ్బందులు పడుతున్న డైలీ మార్కెట్ కి ఇప్పటికైనా గ్రహణం వీడి అభివృద్ధి బాట పడితే ఇచ్ఛాపురం రూపురేఖలు మారుతాయని భావిస్తున్నారు.

## బొరిగివలసలో గ్రామసభ



**నరసన్నపేట, ఏప్రిల్ 17 (వార్త):** బొరిగివలస గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన మండల వ్యవసాయ అధికారి సూర్య కుమారి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ వంటి సమస్యలపై గ్రామ పెద్దలు స్థానిక సచివాలయ సిబ్బందితో చర్చించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల, పొందర కార్పొరేషన్ ఛైర్మన్ దామోదర నరసింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మాకివలసలో ప్రకృతి వ్యవసాయ శిక్షణ



**నరసన్నపేట, ఏప్రిల్ 17 (వార్త):** మాకివలసలో ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. మండల పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులు (వాఆూ), గ్రామ ఉద్యాన సహాయకులు (ఎవాూ) మొదటి రోజు శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు కలిగే లాభాలను వివరించారు. వరి ఏ-గ్రేడ్ పద్ధతి, రబీ డ్రై సోయింగ్ వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మధుబాబు, ఆర్టికల్చర్ అధికారి సునీత, ఏఓ సూర్య కుమారి, మాస్టర్ ట్రైనీ రమణ, గ్రామ రైతులు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు.

## రాత్రివేళ రైతు ఇంటికి కలెక్టర్

### - రీ-సర్వే పురోగతిపై స్వయంగా విచారణ



**జలుమూరు, ఏప్రిల్ 17 (వార్త):** తిమడాం గ్రామంలో గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆకస్మికంగా పర్యటించారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో రైతు వెంగళరావు ఇంటికి నేరుగా వెళ్లి ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు భూములకు సంబంధించిన వివరాలను, రీ-సర్వే ప్రక్రియ ఎంతవరకు జరిగిందో తెలుసుకున్నారు. అలాగే రెవెన్యూ సిబ్బంది పనితీరు, సమస్యల పరిష్కారం పై రైతు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళలో కలెక్టర్ గ్రామానికి రావడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని తమ సమస్యలను వివరించారు. కలెక్టర్ వారి సమస్యలను శ్రద్ధగా విని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు శంఖారావం

### - కేడర్‌కు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, ఏప్రిల్ 17 (వార్త):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలాకి మండలం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పార్టీ కేడర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నరసన్నపేట ఎమ్మెల్యే శ్రీ బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ముఖ్యంగా పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కేడర్ కృషి చేయాలని, ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తూ వారికి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. పార్టీ విజయానికి ఐక్యతతో పనిచేయడం అత్యంత అవసరమని, ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జిలు జుత్తు అప్పలనాయుడు, తమ్మన్నగారి సతీష్, నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి



**నరసన్నపేట, ఏప్రిల్ 17 (వార్త):** భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ అధికారి విభూది జయశంకర్ సూచించారు. శుక్రవారం నరసన్నపేటలో భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లేబర్ కార్డుల ద్వారా పొందే పలు సంక్షేమ పథకాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి కార్మికులకు వివాహ కానుక, ప్రసూతి సహాయం, సహజ మరణానికి బీమా, దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం వంటి ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ పథకాల ప్రయోజనాలను పొందేందుకు అర్హులైన ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 17 (వార్త):** జాతీయ అగ్నిమాపక వారోత్సవం సందర్భంగా నాలుగో రోజు కొటబొమ్మాళి అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నలందా పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో అగ్ని ప్రమాదాలపై చైతన్యం కల్పించేందుకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో కూడా ఈ కార్యక్రమాలు చేపట్టి అగ్ని భద్రతపై అవగాహన పెంచారు. అలాగే ముఖ్య ప్రదేశాల్లో స్టిక్కర్లు అతికించి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు ప్రచారం నిర్వహించారు. అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి.ఆర్.రెడ్డి, కె. రమణారావు, ఆర్. కృష్ణారావు మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెస్ పల్లి ఏపీ మోడల్ కాలేజ్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు



**కంచిలి, ఏప్రిల్ 17(వార్త):** కంచిలి మండలం మఠం సరియాపల్లి గ్రామంలో గల ఏపీ మోడల్ కళాశాల రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించింది. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇక్కడ చదివిన కర్రీ సంతోషిని అనే బాలిక బైపీసీ విభాగంలో 987 మార్కులు బైపిసి విభాగంలో సాధించి కాలేజీ టాపర్గా నిలవడంతో పాటు ఇదే కళాశాల రాష్ట్రస్థాయిలో గల మొత్తం 64 మోడల్ కళాశాలలో ఫలితాల్లో రెండో స్థానంలో నిలవడం గర్వకారణంగా చెప్పవచ్చు. ఈ మేరకు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నడికుదుటి శివప్రసాద్ శుక్రవారం ఈ సమాచారాన్ని వెల్లడించారు. దీంతో ఏపీ మోడల్ స్కూల్ మరియు కళాశాలలో విద్యార్థులు సిబ్బంది ఆనందానికి అంతులేకుండా పోయింది. రాష్ట్రస్థాయిలో ఎంఎస్ పల్లి మోడల్ కాలేజ్ రెండవ స్థానంలో నిలవడం చాలా సంతోషకరమని ప్రిన్సిపాల్ శివప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గ్రామమైన భావనాపురం నుంచి ఇంటర్మీడియట్లో చేరిన సంతోషిని మంచి క్రమశిక్షణ పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఉత్తమ ప్రతిభ సాధించడం కళాశాలకు గర్వకారణమని ఆయన అన్నారు. పదో తరగతి వరకు సంతోషిని జాడపూడిలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో చదువుకుంది.

### అభినందించిన ఎమ్మెల్యే అశోక్..

ఎమ్మెస్ పల్లి మోడల్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ సాధించిన సంతోషనిని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ శుక్రవారం అభినందించారు. ప్రిన్సిపాల్‌తో కలిసి వెళ్లిన సంతోషినిని ఎమ్మెల్యే అశోక్ దుశ్శాలువా కప్పి సత్కరించారు. భవిష్యత్తులో ఆమె ఉన్నత విద్యకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థులకు నీటి ప్రాధాన్యతపై అవగాహన




**సారవకోట, ఏప్రిల్ 17 (వార్త):** నీటి ప్రాధాన్యత ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఎంఈఓ మడ్డు వెంకటరమణ తెలిపారు. శుక్రవారం సారవకోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలంలో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశముందని తెలిపారు. అందువల్ల నీటిని అవసరమైనంత మేరకే వినియోగించి, వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పలు పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నీటి సంరక్షణపై చైతన్యం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులు



**జలుమూరు, ఏప్రిల్ 17 (వార్త):** జలుమూరు మోడల్ ఆదర్శ పాఠశాలలో భారత తొలి ఉప రాష్ట్రపతి, ద్వితీయ రాష్ట్రపతిగా సేవలందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ 51వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాధవరావు మాట్లాడుతూ, ఒక ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించిన రాధాకృష్ణన్ గారు అనంతరం దేశ అత్యున్నత పదవిని అలంకరించి దేశానికి విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నేటి తరం విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# నరసన్నపేటలో పారిశుధ్య పనుల పునఃప్రారంభం

### -చెత్త తొలగింపునకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు
### - ఈవో ద్రాక్షాయిని

**నరసన్నపేట, ఏప్రిల్ 17 (వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీలో గత రెండు రోజులుగా కొనసాగిన పారిశుధ్య కార్మికుల నిరసన అనంతరం సమస్య పరిష్కారమవడంతో శుభ్రత పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యనిర్వహణ అధికారి పి. ద్రాక్షాయిని శుక్రవారం పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్మికుల హాజరు నమోదు చేసి పనుల్లోకి తిరిగి చేర్చినట్లు తెలిపారు. పట్టణంలో పేరుకుపోయిన చెత్తను త్వరితగతిన తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడంపై అధికారులు దృష్టి సారించినట్లు తెలిపారు.



## దుర్గభవాని టాక్సీ యూనియన్‌కు కొత్త కార్యవర్గం

### - అధ్యక్షుడిగా చిరంజీవి, ఉపాధ్యక్షుడిగా చక్రధర్

**నరసన్నపేట, ఏప్రిల్ 17 (వార్త):** నరసన్నపేటలో దుర్గ భవాని టాక్సీ యూనియన్ కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం సాయంత్రం ఏకగ్రీవంగా నిర్వహించారు. యూనియన్ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో నక్క చిరంజీవి అధ్యక్షుడిగా, కర్రీ చక్రధర్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ప్రతి సంవత్సరం యూనియన్ ఎన్నికలు నిర్వహించే సంప్రదాయాన్ని కొనసాగిస్తామని సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ, యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. యూనియన్ సభ్యులు కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆకట్టుకున్న కళా జాతర

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 (వార్త):** ట్రక్కర్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో, ఇచ్ఛాపురం ఆసుపత్రి ఆవరణలో ఎయిడ్స్ పై బుర్రకథ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.డాక్టర్ . దేవేంద్ర రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ మాధవరావు, ఐసీటీసీ కౌన్సిలర్ రాజశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ రవి కుమార్, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఆర్ఎంపీల సేవలు కీలకం

### -ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**మెళియాపుట్టి ఏప్రిల్ 17(వార్త):** గ్రామాలలో నున్న ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉంటూ ఆర్ఎంపీలు అందిస్తున్న సేవలు కీలకమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మెళియాపుట్టి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఆర్ఎంపీల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్షణ వైద్య సేవలు అందిస్తున్న పారామెడిక్స్ వారు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారి సేవలను అభినందిస్తూ, ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అనేకంశాలపై మాట్లాడారు. అంతకుముందు కార్యక్రమానికి సంబంధించి అనేకమంది వక్తలు వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక నృత్య కార్యక్రమాలను సైతం నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు, ఆర్ఎంపి సభ్యులు, అసోసియేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సారవకోటలో ప్రకృతి వ్యవసాయ శిక్షణ




**సారవకోట, ఏప్రిల్ 17(వార్త):** సారవకోట మండలంలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతు సాధికారిక సంస్థ తరఫున గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మొదటి రోజు పద్మాపురం గ్రామంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రావాడ మోహన్ రావు రైతు క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఏ గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్, రబీ అంతర పంటల మోడల్ మరియు బీఆర్సీ సెంటర్‌ను సందర్శించి వాటి ఉపయోగాలను సిబ్బందికి వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఘన జీవామృతం తయారీ విధానం, విత్తన గుళికలు, డాక్టర్ పీఎం మోడల్, హెచ్ఎం మోడల్ వంటి పద్ధతులపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ పద్ధతులు రైతులకు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ధనుంజయ్, ఎన్ఎఫ్ గోవింద్ రెడ్డి, బీఆర్సీ వనర్ అప్పలనాయుడు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు ఆధునిక, సుస్థిర వ్యవసాయ పద్ధతులు చేరవేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో సోంపేట కేజీబీవీ హవా





**సోంపేట, ఏప్రిల్ 17(వార్త):** సోంపేట మండలంలో రాజాం గ్రామంలో గల కస్తూర్బా గాంధీ విద్యాలయం ఇంటర్ ఫలితాల్లో తన హవా చాటుకుంది. ఈ ఏడాది ఫలితాల్లో సెకండ్ ఇయర్ లో శాతం ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ కాంతమ్మ తెలిపారు. బైపీసీ విభాగంలో తోగు అంకిత అత్యధికంగా 973 మార్కులు సాధించింది. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లోనూ 41 మందికి 39 మంది ఉత్తీర్ణత సాధించారు. బి స్వప్న బైపీసీ విభాగంలో 449 మార్కులు సాధించడం విశేషం. ఫలితాల పట్ల ప్రిన్సిపాల్ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తూ బాలికలను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాంతమ్మ ను ఉన్నతాధికారులు సత్కరించి అభినందించారు.

## సారవకోటలో చలివేంద్రం ప్రారంభం



**సారవకోట, ఏప్రిల్ 17 (వార్త):** సారవకోటలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శుక్రవారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కేంద్రం ద్వారా ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలు చల్లని తాగునీరు, మజ్జిగను పొందగలరని తెలిపారు. సారవకోటతో పాటు బొంతు, బుడితి గ్రామాల్లో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మంచి విషయమని పేర్కొన్నారు. వేసవి కాలంలో నీటి కొరత సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఏపీఎం, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి శిక్షణా తరగతులు ప్రారంభం




**సోంపేట, ఏప్రిల్ 17 (వార్త):** వేసవి సెలవుల్లో బాలికలకు కూచిపూడి నృత్య శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు నాట్యాచారిని బిందు మాధవి తెలిపారు. కూచిపూడి, కోలాటం, సెమీ క్లాసికల్, జానపద నృత్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల బాలికలు సోంపేట పట్టణంలోని తులసి గోర్జి వీధిలో శిక్షణ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో బ్రాహ్మణతర్ల విద్యార్థుల హవా



**పలాస, ఏప్రిల్ 17 (వార్త):** బ్రాహ్మణతర్లా హై స్కూల్ ప్లస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను కనబరిచినట్లు ప్రిన్సిపాల్ తారకేశ్వర పండా తెలిపారు. ప్రథమ సంవత్సరం ఆర్ సుజాత 448 మార్కులు ఎంపీసీ, కె. రేష్మ 405 ఎంపీసీ, పి జోత్స్న 430 బైపిసి, ఎమ్. నీరజ 417 బైపిసి మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు పి. పల్లవి 962 ఎంపీసీ, పి. ప్రశాంతి 958 ఎంపీసీ, ఎన్. మౌనిక 964 బైపిసి, పి. రమ్య 956 బైపిసి మార్కులను సాధించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆర్ బాల శంకరం అభినందించారు. ఈ సందర్భంగా హై స్కూల్ సిబ్బంది, హై స్కూల్ ప్లస్ అధ్యాపకులు ఏ. ఈశ్వరరావు, ఏ. మధు బాబు, ఆర్. రమేష్, పి. ఈశ్వరరావు, బి. సుధా కుమారి, డి. మెహర్ సుధా ప్రతిభాను కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



# శిథిలావస్థలో వంశధార వంతెన రైలింగ్

### - ప్రయాణికుల్లో భయాందోళనలు

### - వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్

**జలుమూరు, ఏప్రిల్ 17 (వార్త):** జలుమూరు సమీపంలోని వంశధార ఎడమ కాలువపై ఉన్న వంతెన రైలింగ్‌లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వాహనదారులు, ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ వంతెన చల్లవానిపేట నుంచి శ్రీముఖలింగం వెళ్లే ప్రధాన మార్గంలో ఉండటంతో రోజూ భారీగా రాకపోకలు సాగుతున్నాయి. వంతెనకు ఇరువైపులా ఉన్న రైలింగ్‌లు దెబ్బతిన్న స్థితిలో ఉండటం వల్ల ఎప్పుడు కూలిపోతాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ మార్గంలో ప్రయాణించే వారికి ప్రమాద భయం మరింత ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితిపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైలింగ్‌లను మరమ్మతు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు సంభవించే ముందు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# విద్యతోనే ఉన్నత భవిష్యత్ : ఎమ్మెల్యే బగ్గు



**సారవకోట, ఏప్రిల్ 17(వార్త):** అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'బడికి పోదాం' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమైన ఆయన, వారి చదువు, లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో చదువుకుంటే మంచి భవిష్యత్తు సాధించవచ్చని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. ఉపాధ్యాయులతో సమావేశమై, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు హాజరు కావడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, యూనిట్ ఇంచార్జి చల్ల ఆనంద్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంశధార కాలువ వంతెనపై ధాన్యం ఆరబోత



### -రాకపోకలకు ఆటంకం

### - ప్రయాణికులు, వాహనదారుల అవస్థలు

### -చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**సారవకోట, ఏప్రిల్ 17(వార్త):** అక్కివలస సమీపంలోని వంశధార ఎడమ కాలువ వంతెనపై ధాన్యం ఆరబెట్టడం వల్ల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. సారవకోట నుంచి బద్రి వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కివలస, గుమ్మపాడు గ్రామాలకు చెందిన రైతులు రబీ సీజన్‌లో పండిన ధాన్యాన్ని వంతెనపై ఆరబెట్టడంతో ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీనివల్ల స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### -ఎమ్మెల్యే మామిడి గోవిందరావు




**మెళియాపుట్టి ఏప్రిల్ 17(వార్త):** ప్రతి మారుమూల గ్రామాలలో గిరిజనుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టిన్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో ఐటిడిఏ సీతంపేట పిఓ స్వప్నల్ పవర్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ మెళియాపుట్టి నుండి సీతంపేట వరకు బస్సు సౌకర్యం కల్పించాలని పివో స్వప్నల్ పవార్ దృష్టికి ఎమ్మెల్యే గోవిందరావు తీసుకొచ్చారు. మెళియాపుట్టిలో శుక్రవారం నిర్వహించిన ఐటీడీఏ పీజిఆర్ఎస్ కు కార్యక్రమానికి 164 వినతులు వచ్చాయని అధికారులు తెలిపారు. మెళియాపుట్టి మండలం ముకుందాపురం గ్రామానికి బీటి రోడ్డు మంజూరు చేయాలని, మెళియాపుట్టికి చెందిన భాస్కరరావు అంగన్వాడి బిల్డింగ్ మంజూరు చేయాలని, అర్చనాపురం గ్రామానికి చెందిన శ్రీరాములు పవర్ వీడర్ మంజూరు చేయాలని, నాయుడు గూడ గ్రామానికి చెందిన జన్ని ఖగేష్ సీసీ రోడ్డు మంజూరు చేయాలని, నందవ గ్రామానికి చెందిన సవర చిన్నబాబు వ్యవసాయ బోరు మంజూరు చేయాలని, వెంకటాపురం గ్రామానికి చెందిన దినకరరావు చెరువులను అభివృద్ధి చేయాలని, ఇలైపురం గ్రామంలో ఏఎన్ఎం ను నియామకం చేయాలని, నేలబొంతు గ్రామానికి చెందిన కృష్ణారావు చెక్ డ్యాం మంజూరు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలు గ్రీవెన్స్ లో అందజేశారు. దీనిపై ఐటిడిఏ పిఓ స్వప్నల్ పవర్ మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పిఓ స్వప్నల్ పవర్ స్థానిక మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్యాన్ని కేంద్రానికి సందర్శించి పరిస్థితులపై ఆరా తీసి, చేపట్టవలసిన అంశాలపై డాక్టర్, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తోపాటు పివో స్వప్నల్ పవర్, టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, అధికారులు ప్రజాప్రతినిధులు శాఖ అధికారులు గిరిజనులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### - తప్పులుతడకలు లేకుండా నిర్వహించాలి

### - కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

**ఎల్ఎన్ పేట, ఏప్రిల్ 17(వార్త):** ప్రస్తుతం జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. మండలంలోని సిద్ధాంతం రెవెన్యూ పరిధిలోలని నిర్వహిస్తున్న భూముల రీ-సర్వే ను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిద్ధాంతం గ్రామ రెవెన్యూ పరిధిలో 26మంది రైతుల డేటా పూర్తిగా కనిపించకపోవడంపై రీ-సర్వే సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వేలో ఎటువంటి అవకతవకలు జరిగినా దానికి సంబందిత అధికారులే పూర్తి భాధ్యత వహించాల్సి ఉ ంటుందన్నారు. విలేజ్ సర్వేయర్, వీఆర్వోలకు రీ- సర్వేపై ఎటువంటి సందేహాలు ఉన్నా లేదా అవగాహన లోపం ఉన్నా వెంటనే సంబంధిత మండల సర్వేయర్, తహశీల్దార్ కు సంప్రదించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రీ-సర్వే చేపట్టాలన్నారు. అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు తప్పులుతడకలు లేకుండా అందజేయాలని కోరారు. గ్రామ పరిధిలో ఉన్న చెరువులు, కాలువలు పరిశీలించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి శతశాతం సాగునీటి వనరులను నీటితో నింపాలన్నారు. ఉపాధి పథకం నిధులతో గ్రామాలు అభివృద్ధితో పాటు కూలీలకు గిట్టుబాటు సమకూర్చేలా పనులు చేపట్టాలని తెలిపారు.రైతులకు సాగునీరు సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.ఈశ్వరమ్మ ఆర్ ఐ.శ్రీనివాసరావు,డిటి. నీలిమ, రెవెన్యూ,మాజీ సర్పంచన. గాది కోటేశ్వరరావు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## కల్వర్టులో ఇరుక్కుపోయిన లారీ

### -రాకపోకలకు అంతరాయం








**మెళియాపుట్టి, ఏప్రిల్ 17(వార్త):** మెళియాపుట్టి నుంచి పాతపట్నం వెళ్లే ఆల్ ఆంధ్ర రహదారిలో పెద్ద పద్మాపురం గ్రామానికి సమీపంలో రహదారి మార్గంలో శుక్రవారం సాయంత్రం పాత కల్వర్టు కులిపోవడం వల్ల ప్రైవేటు వాహనం గుంతలో దిగబడిపోవటం వల్ల వాహనాల రాకపోకలకు కొంత సమయం ఇబ్బందులు ఏర్పడింది. దీంతో పెద్ద పద్మాపురం గ్రామానికి చెందిన వసంత్ సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లి ఆయన ఆదేశాలతో సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి జెసిబితో దగ్గరుండి కూలిపోయిన కల్వర్టు మరమ్మత్తు పనులను రాత్రి పూర్తి చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

## వైసీపీ హయాంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్



**ఇచ్ఛాపురం ఏప్రిల్ 17 (వార్త):** చట్ట సభల్లో స్థానిక సంస్థలు లో 50 శాతం రిజర్వేషన్ అమలు చేసిన మహిళలకు సరైన ప్రాధాన్యం లేదని వైస్సార్సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉళాల భారతీ దివ్య అన్నారు.మహిళలకి అధికారాలు ఇవ్వకుండా అవమానించడం దురదృష్టకరమని అన్నారు. ఈ అన్యాయంపై తాము మౌనంగా ఉండమని అన్నారు. మహిళల గౌరవం కోసం, న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులు లో ఎప్పుడో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు.

## లోకేష్‌కు పదోన్నతితో టీడీపీలో విప్లవాత్మకమైన మార్పు



**పలాస, ఏప్రిల్ 17 (వార్త):** తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో కూడా మరింత బలోపేతం చేసేందుకు పార్టీలో సంస్థ గత పదవులు ఇవ్వడంలో యువరక్తానికి ప్రాధాన్యత ఇవ్వడమే కాక సామాజిక, ప్రాంతీయ, అనుభవ, యువనేతల కలబోత విప్లవాత్మక సంస్కరణలుగా అభివర్ణించవచ్చునని తెలుగుదేశం పార్టీ పలాస టిడిపి నేత, సీనియర్ మాజీ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గురువారం ఆయన పలాసలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టడం పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపుని, ఇది సరికొత్త చరిత్రకు నాంది అని దువ్వాడ శ్రీకాంత్ స్పష్టం చేశారు. నారా లోకేష్ నియామకం పట్ల పలాస నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరఫున హృదయపూర్వక అభినందనలు ఆయన తెలియజేశారు. నందమూరి తారక రామారావు వారసత్వం, చంద్రబాబు రాజకీయ పాఠశాలలలో పెరిగిన లోకేష్, తన స్వయం శక్తితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు సుమారు 3000 కిలోమీటర్లు నడిచి, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తోపాటు ఇవ్వని హామీలు కూడా అమలు పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కిందన్నారు. నారా లోకేష్ రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన తర్వాత గూగుల్, టి సి ఎస్ వంటి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చాలనే స్పష్టమైన విజన్ తో ముందుకు సాగుతున్నారని చెప్పారు. అటు ప్రభుత్వం, ఇటు పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం ఆయనకు ఉందన్నారు. కార్యకర్తల మనోభావాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో పార్టీకి సంబంధించి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రాతినిధ్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఒక మహిళా ఎమ్మెల్యేగా పలాస నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ, అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు ఆమె అందుకుంటుందని, అటువంటి నాయకత్వంలో తాను పనిచేయడం ఎంతో గర్వకారణంగా ఉందని దువ్వాడ శ్రీకాంత్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సంస్థగతంగా ప్రకటించిన పదవులతో పార్టీ మరింత శక్తివంతంగా మారుతోందని, 2029 ఎన్నికల్లో కూటమి విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే అశోక్‌కు అభినందనలు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 16(వార్త):** కవిటి రామయ్యపుట్టుగ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండా శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు లోపింటి పద్మనాభం , ఇచ్ఛాపురం టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులు కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్ గా నియమితుల నందుకు ఇచ్ఛాపురం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం. అశోక్ బాబుకి హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts college wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546